కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

బుధవారం 19, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## హార్మోన్ల సమస్యలకు చక్కని పరిష్కారం

# కావ్య హాస్పిటల్స్

- ఆధునిక ల్యాబ్ సౌకర్యం, రెండు గంటల్లోనే వ్యాధి నిర్ధారణ
- అందుబాటులో హార్మోన్స్, విటమిన్స్ ఎనలైజర్ యంత్రం
- కెరటం న్యూస్ ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డా.కావ్య చంద్ యాలమూడి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్‌కు, షుగర్, థైరాయిడ్, విటమిన్ సమస్యలతో పాటు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం చూపేందుకు ఖమ్మం లోని కావ్య హాస్పిటల్స్ ముందు వరుసలో ఉంటోందని ప్రముఖ ఎండీ, ఫిజీషియన్, ఎండో క్రైనాలజీ విభాగం లో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న డా.కావ్య చంద్ యాలమూడి స్పష్టం చేశారు. కావ్యహాస్పిటల్స్ స్థాపించిన ఏడాదిన్నర కాలంలోనే అనేక మందికి అత్యుత్తమ వైద్య సేవలు మిగతా 2లో..



## రాహుల్‌ని విమర్శించే

# స్థాయా నీది?

2లో

- సిగ్గుండాలి మాట్లాడటానికి
- అమెరికా పబ్ క్లబ్ కల్చర్ నీది
- దేశానికి అన్నం పెట్టిన కల్చర్ కాంగ్రెస్‌ది
- సోనియా తెలంగాణ ఇచ్చి ఉండకపోతే నీ పరిస్థితి ఎంటి ?
- ఖబర్దార్ ఒళ్ళు దగ్గర పెట్టుకో..
- కేటీఆర్‌పై పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఫైర్
- రైతుకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది
- రాహుల్ గాంధీపై విమర్శ అవివేకం
- అభద్రతా భావంలో కేసీఆర్ కుటుంబం: నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

## నేడే పెన్షన్ సాధన

# సంకల్ప రథయాత్ర

- జిల్లాకు చేరుకోనున్న రథయాత్ర..
- తరలిరానున్న జాతీయ, రాష్ట్ర నాయకులు..
- వేలాదిగా తరలిరానున్న ఉద్యోగ ఉపాధ్యాయులు..
- నూతన కలెక్టరేట్, ధర్నా చౌక్ వేదికగా..



వనం నాగయ్య, కెరటం న్యూస్

పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే ఏకైక ఎజెండాగా ప్రారంభమైన ఓ పి ఎస్ సాధన సంకల్ప రథయాత్ర నేడు ఖమ్మం చేరుకొనుంది. 2004లో ప్రారంభమైన నూతన పింఛన్ విధానం రద్దు కోరుతూ సుదీర్ఘకాలంగా పోరాటం కొనసాగుతుంది. ఈ పోరాటానికి తుది అంతనే ఓపిఎస్ సాధన సంకల్ప రథయాత్రగా ఉద్యోగ ఉపాధ్యాయుల భావిస్తున్నారు. ఈనెల 16వ తారీఖున జోగులాంబ సాక్షిగా గద్వాల జిల్లాలో ప్రారంభమైన ఈ రథయాత్ర నాగర్ కర్నూల్.. సూర్యాపేట జిల్లాల మీదుగా బుధవారం ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించనుంది.

### ర్యాలీలో జాతీయ, రాష్ట్ర నాయకులు..

ఓపిఎస్ సాధన కోసం ఉద్యమాలు నిర్వహించి... సుమారు ఆరు రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరింప చేసుకున్న సమరోత్సాహంలో ఉన్న సిపిఎస్ఈఓ జాతీయ రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నేతలు, సిపిఎస్ బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ ఎత్తున కార్యక్రమంలో పాల్గొనేందుకు మిగతా 2లో..



## పొంగులేటి శ్రీనివాసరెడ్డికి

# హైకోర్టులో ఊరట

2వ పేజీలో..

## హార్మోన్ల సమస్యలకు చక్కని పరిష్కారం

# కావ్య హాస్పిటల్స్




(మొదటిపేజీ తరువాయి..)

అందించినట్టు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రధానంగా షుగర్, థైరాయిడ్, హార్మోన్ల సమస్యలు, ఎండో క్రైనాలజీ విభాగానికి సంబంధించి అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నామని డా.కావ్య తెలిపారు. తాజాగా కావ్య హాస్పిటల్స్‌లో అధునిక ల్యాబ్ సౌకర్యం ఏర్పాటుచేసినట్టు ఆమె తెలిపారు. ప్రస్తుతం హార్మోన్స్, విటమిన్స్ ఎనల్కైజర్ యంత్రం అందుబాటులో ఉందన్నారు. ఈ ఆధునిక యంత్రం తో కేవలం రెండు గంటల్లోనే హార్మోన్లు, విటమిన్ సమస్యలను పసిగట్ట వచ్చని అన్నారు.

**అతితక్కువ ధరల్లోనే అడ్వాన్స్ వైద్య సేవలు: ఎండోక్రైనాలజిస్ట్ డా.కావ్యచంద్**

ప్రస్తుతం కావ్య హాస్పిటల్స్‌లో హార్మోన్లు, విటమిన్లు, థైరాయిడ్ సమస్యలను పసిగట్టేలా ఆధునిక యంత్రం హార్మోన్లు, విటమిన్ల ఎనల్కైజర్ యంత్రాన్ని తమ హాస్పిటల్‌లో అందుబాటులో



ఉంచామని డా.కావ్య తెలిపారు. ఎండోక్రైనా లజీకి సంబంధించి వివిధ రకాల సమస్యలతో బాధపడు తున్న వారికి కేవలం రెండు గంటల్లోనే సమస్యను గుర్తించేలా ఆధునిక యంత్రాన్ని అందుబాటులో ఉంచామన్నారు. ఈ యంత్రంతో మహిళలకు సంబంధించి ఈస్ట్రోజన్, ప్రొజెస్ట్రాన్, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్, ప్రొఫైల్, ప్రొలాక్టింగ్ లెవెల్స్, ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, సీరమ్, క్వార్టిసాల్, లెవెల్స్, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్ ప్రొఫైల్ స్థాయిలను ఇట్టే పసిగట్టే యంత్రాన్ని అందుబాటులో ఉంచామన్నారు. పురుషులకు




సంబంధించి హార్మోన్ల సమ స్యలు, యాండ్రోజన్స్, టెస్టోస్టిరాన్, కార్డియాక్‌కు సంబం ధించి బయో మార్కర్, ట్రాపోనిన్, సీబీకేఎంబీ, సీఆర్‌పీ, డి, డ్మైమర్, ప్రోకాల్‌సోటిన్, జనరల్ టెస్టులు అన్నీ అందు బాటులో ఉన్నాయన్నారు. వీటితో పాటు చికెన్ గన్యా, లోప్టోస్పైరా, డెంగ్యూ, మలేరియా, వివిధ రకాల వైద్య పరిక్షలు తక్కువ ధరల్లోనే అందుబాటులో ఉన్నాయన్నారు.

**అనతి కాలంలోనే అరుదైన సేవలు..**

కావ్య హాస్పిటల్స్ స్థాపించిన అతి కొద్ది కాలంలోనే ఉమ్మడి జిల్లాతో పాటు, చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు తమ హాస్పిటల్‌లో ఎన్నో రకాల అత్యుత్తమ వైద్య సేవలు అందించినట్టు డా.కావ్య తెలిపారు. ఎండో క్రైనాలజీ విభాగానికి సంబంధించి షుగర్, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్, విటమిన్ సమస్యలకు చక్కని పరిష్కారం చూపామన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవలు విస్తరించి ప్రజలకు ఆధునిక వైద్యంలో అత్యుత్తమ వైద్యం అందిస్తామని డా.కావ్య స్పష్టం చేశారు.

# నేడే పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర

(మొదటిపేజీ తరువాయి..)

సిద్ధమవుతున్నారు. సిపిఎస్‌ఈయు జాతీయ నాయకులు స్థితప్రజ్ఞతో పాటు చాలా రాష్ట్ర నాయకులు వివిధ జిల్లాల నేతలతో ఈ ర్యాలీ కొనసాగుతోంది. ఖమ్మం జిల్లా సరిహద్దు నుండి రథయాత్రకు స్వాగతం పలికి వారిని ఖమ్మంలోకి ఆహ్వానించడానికి జిల్లా సిపిఎస్ఇయు సిద్ధమవుతోంది.

**నూతన కలెక్టరేట్, ధర్నాచౌక్ వేదికగా..:** ఖమ్మం నూతన కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ వేదికగా రథయాత్ర సభ నిర్వహించనున్నట్టు ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ సభ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. సభ నిర్వహించుకోవడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు ఆయన స్పష్టం చేశారు. మండలాల నుంచి తరలి వచ్చే ఉద్యోగుల వాహనాల పార్కింగ్, మహిళా ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరిగాయి. ఖమ్మంలో సభ ముగిసిన అనంతరం ఓపిఎస్ సాధన సంకల్ప రథయాత్ర కొత్తగూడెం జిల్లాలోకి అడుగుపెట్టనుంది. అన్ని జిల్లాల్లో పర్యటన ముగిసిన తర్వాత ఆగస్టు 12వ తారీఖున హైదరాబాదులో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు సిపిఎస్ ఈయు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ప్రకటనలో తెలియజేశారు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డికి హైకోర్టులో ఊరట

**ఖమ్మం ప్రతినిధి-కెరటం న్యూస్:** తెలంగాణ హైకోర్టులో ఖమ్మం మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఊరట లభించింది. ఆయనకు చెందిన ఎస్ఆర్ గార్డెన్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవద్దని మంగళవారం తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.అదే సమయంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. తన భూముల్లో ప్రభుత్వం సర్వే చేయించడంపై కాంగ్రెస్ నేత పొంగులేటి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో స్టేటస్ కో ఆర్డర్ జారీచేసిన హైకోర్టు.. సర్వే చేసి రిపోర్ట్‌ను కోర్టుకు సమర్పించాలని.. అప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సర్కార్‌ను ఆదేశించింది. అగస్ట్ 1వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది.

# రాహుల్‌ని విమర్శించే స్థాయా నీది?

**రాహుల్‌ని విమర్శించే స్థాయా నీది?**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి అర్హత నీకు లేదని మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మంత్రి కేటీఆర్ పై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ పై మంత్రి కేటీఆర్ ఆరోపణలు సిగ్గు చేటని విమర్శించారు. కేటీఆర్ మాటలు వింటుంటే దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉంది అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఒక దిక్సూచి అని కష్ట కాలంలో దేశానికి అన్నం పెట్టిన చరిత్ర కలిగిన కుటుంబ వ్యక్తిపై ఆరోపణలు చేయడం నీచ సంస్కృతి నిదర్శనం అని ధ్వజమెత్తారు. అమెరికా క్లబ్, పబ్,ఢిల్లీ లిక్కర్ స్కాం కల్చర్ మీ కుటుంబానిది అని ఆరోపించారు.ఎవరి ప్రభుత్వంలో రైతుకు మంచి జరిగిందో రైతులకు తెలుసు ఇప్పుడు బీఆర్ఎస్లో ఉన్న నాయకులకూ తెలుసని అని అన్నారు. చేయని పని చేస్తున్నామని చెప్పుకోవడం బీఆర్ఎస్ కు కేసీఆర్ కుటుంబానికి వెన్నెతో పెట్టిన విద్య అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని తప్పుడు ఆరోపణలతో ప్రజల్ని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతుకు చేస్తున్న అన్యాయాలపై, తప్పుడు వాగ్దానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అందులో భాగంగా టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు అన్ని నియోజకవర్గ మండల కేంద్రాలలో ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. వరి వేసిన వాళ్ళకి ఉరి తప్పదని, మద్దతు ధర అడిగిన రైతుకు బేడీలు వేసిన నీచ సంస్కృతి బిఆర్ఎస్ పార్టీది అని స్పష్టం చేశారు. అరకొర రైతుబంధుతో, రైతు చనిపోయాక వచ్చే రైతు బీమాతో వ్యవసాయానికి వచ్చే అన్ని రాయితీలు, భోనస్లు, వసతులను ఎగ్గోడుతున్నారని అన్నారు. ధరణి పేరుతో రాత్రికి రాత్రే భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటుంది కేటీఆర్ కుటుంబం కాదా అని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు కు ఓటమి బయం పట్టుకుందని ఇప్పటి నుండే విమర్శించడం నేర్చుకుంటున్నారని హితవు పలికారు. రైతు వేదికలు పార్టీ కార్యక్రమాలకు వాడుకోవాలని చూస్తున్నారని అదే రైతు వేదికల దగ్గర రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అక్కడకు ఏ బీర్ఎస్ నేత వచ్చినా ఉరికిచ్చి కొడతామని హెచ్చరించారు. అధికారులు ప్రభుత్వానికి ఏజెంట్లల వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నాయకుల ఆస్తి పాస్తులపై వారి కన్ను పడిందని ఆరోపించారు. రాబోయోది రైతు ప్రభుత్వం అని రైతు డిక్లరేషన్ అమలు చేసుకోవడం కాయమని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరబద్రం,వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు జిల్లా సెల్ అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్,రాష్ట్ర మైనారిటి నాయకులు బి యచ్ రబ్బాని,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,నాయకులు మారం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు కుట్టు మెషిన్స్ పంపిణీ చేసిన

# మంత్రి పువ్వాడ అజయ్

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు సహకారంతో జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ పొందిన 90 మంది మహిళలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో మంగళవారం సర్టిఫికెట్స్, కుట్టు మెషిన్స్ అందించారని జనశిక్షణ సంస్థాన్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనశిక్షణ సంస్థాన్ అంది స్తున్న శిక్షణలు మహిళలకు ఎంతగానో ఉప యోగకరంగా ఉన్నాయని,మహిళలందరు ఈ మెషిన్స్ ను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని పిలుపునిచ్చారు, మరియు డైరెక్టర్, టీచర్స్ అందిస్తున్న సేవా కార్యక్రమాల ను మంత్రి అభినందించారు మరియు డైరెక్టర్ మాట్లాడుతూ జె యస్ యస్ ద్వారా ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న యాక్టివిటీస్ వివరించారు, గ్రామాలలో మహిళలు యువతీ యువకులు పురుషులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునకొల్లు నీరజ, బచ్చు విజయకుమార్,మార్కెట్ కమిటి చైర్మన్ దోరెపల్లి శ్వేత ,ఆళ్ళ శిరీష, అంజిరెడ్డి, షకినా నగర తెరాస ప్రచార కమిటీ కార్యదర్శి , మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు, ఆళ్ళ శేషువర్ధన్ రెడ్డి, సుజాత, అమరగాని వెంకన్న,కార్పొరేటర్ మేడ వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, జె యస్ యస్ డైరెక్టర్ రాధాకృష్ణ,స్టాఫ్ లబ్ధిదారులు, రిసోర్స్ పర్సన్స్ జాస్మిన్, రజియా, శాంతి కవిత నాగేశ్వరావు పాల్గొన్నారు.



## ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో

# భట్టి విక్రమార్కకు సన్మానం

వనం నాగయ్య, కెరటం న్యూస్: మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కేశవ భవన్ కార్యాలయం నందు 1360 కిలోమీటర్లు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర అదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుండి ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణం వరకు పాదయాత్ర ను దిగజాయంగా పూర్తి చేసుకొని మధిర పట్టణానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని మధిర మండల ఎస్సీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు అధ్యక్షతన శాలువలతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పగిడిపల్లి డేవిడ్. మండల సిస్ ఎల్ ప్రధాన కార్యదర్శి పుట్టా పుల్లారావు. కోట అచ్చారావు. రెంటపల్లి శ్రీనివాసరావు బొల్లెపోగు సత్యానందం. గారె కళ్యాణ్. పగిడిపల్లి వెంకటరమణ. గద్దల సురేష్. కుక్క మల్ల సునీల్ కుమార్. కంచుకోగు.లాజర్. కంభంపాటి రవికుమార్. తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



# రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్చాలి:ఏఐకేఎంఎస్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపికేఎస్) ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం నగరంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాపటపట్ల నుండి జాన్ పాడు వరకూ కొత్తగా రైల్వేలైన్ పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం నుండి నిర్మించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రూరల్ మండలం నుండి గతంలో ఎస్సార్ ఎస్పీ కాలువకు భూములను తీసుకున్నారు. దానికి సరైన నష్టపరిహారం ఇవ్వలేదు.అలాగే నేటికి రైతాంగానికి సాగునీరు అందకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు ,నేషనల్ హైవే రోడ్డు నిర్మాణానికి భూములను సేకరించడం తో భూములు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించక తీవ్రంగా నష్టపోయారు. మూల్గే నక్కపై తాటి పండు పడ్డచందంగా రైల్వే లైన్ నిర్మాణానికి రూరల్ మండలం రైతుల భూముల నుండే తీయటం వల్ల ఆ మండల రైతులకు ఎలాంటి లాభం లేకపోగా విలువ గలిగిన భూములకి సరైన నష్టపరిహారం రాక తీవ్రంగా నష్టపోతున్నారన్నారన్నారు. పాపటపల్లి నుండి జాన్పాడు వరకు వెళ్లే రైల్వే లైను వల్ల రూరల్ మండలం రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకపోగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. తక్షణం మార్చాలని ఆయన డిమాండ్ చేశారు,ఈ రైల్వే లైన్ కింద భూములు కోల్పోయే రైతాంగం చేసే ఆందోళనకు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మద్దతు ఉంటుందని ఆయన అన్నారు, అలాగే పోడు సాగుదారులు అందరికీ పట్టాలివ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనేతరులకు సాగు హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ పంటలకు మద్దతు ధరల గ్యారంటి హక్కు చట్టం అమలు చేయాలని రైతాంగ సమస్యలపై 31 జూలై 2023న హైదరాబాదులో జరిగే సదస్సును జయప్రదం చేయాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకులు గుర్రం జిల్లా నాయకులు మారుతి మల్లయ్య ,పాశం అప్పారావు,కేళోత్ లక్ష్మణ్,వడ్డె సత్యం, ధరావతు లక్ష్మణ్,కోయడం లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా

# డాక్టర్ వాసిరెడ్డి..

- 31మంది నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం

వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో జోష్ కనిపిస్తుంది. గత కొన్ని రోజుల నుంచి తెలంగాణలో నేతలు దూకుడుగా పనిచేయడం మొదలుపెట్టారు. ఎప్పుడైతే కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షుడుగా వచ్చారో అప్పటినుంచి టీడీపీకి కాస్త ఊపు వచ్చింది. గత అధ్యక్షుల మాదిరిగా ఆయన సైలెంట్ గా ఉండిపోకుండా..పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు దానిలో భాగంగానే ఖమ్మం పార్లమెంట్ అధ్యక్ష పదవిని మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాదాన్ని వరించింది. పార్టీ ఆవిర్భావం నాటి నుండి పార్టీలోనే ఉంటూ క్యాడర్ను కాపాడుకుంటూ కార్యకర్తలు నిరుత్సాహపడకుండా ఎప్పటికప్పుడు కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని బలోపేత దిశగా నడిపిస్తున్నారు డాక్టర్ వాసిరెడ్డి. ఆయన కార్యదక్షితే లేడు ఖమ్మం పార్లమెంట్ టిడిపి అధ్యక్ష పదవి. మంగళవారం ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడిగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా బైపాస్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బైక్ ర్యాలీగా బయలుదేరి స్థానిక



తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరయ్యారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య యాదవ్ ఖమ్మం పార్లమెంటు నూతన అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథంతో పాటు 31 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో మండల కమిటీలు అనుబంధ సంఘాల కమిటీలు త్వరలో పూర్తి చేయాలని, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ త్వరలో చేపట్టబోయే బస్సు యాత్రకు జిల్లాలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ముఖ్యంగా జిల్లాలో వచ్చే సాధారణ ఎన్నికల కల్లా పార్టీని బలోపేత చేయన్నరు. అనంతరం రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లుని పార్లమెంటు నూతన అధ్యక్షులు వాసిరెడ్డి రామనాధాన్ని నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కనకాల సాంబశివరావు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కాపా కృష్ణమోహన్ అశ్వరావుపేట కొత్తగూడెం ఇంచార్జ్ లు కట్రం స్వామి దొర కనుకుంట్ల కుమార్ కేతినేని హరీష్ మల్లాది హనుమంతరావు కొండపాక కరుణాకర్ నాగండ్ల మురళి ఏన్నూర్ ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి ఖమ్మం నగర కోఆర్డినేటర్ వడ్డెం విజయ్ నాగార్జునకు శ్రీనివాస్ చలసాని ఝాన్సీ రాణి పోటు సరస్వతి చండూరి రాజేశ్వరి దోమందుల సామేలు కె శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందే!

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఆందోళన
- గతంలో విలువైన భూముల త్యాగం
- మళ్లీ ఇక కుదరదు
- ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవాల్సిందే..!
- ప్రతిపాదిత డోర్నకల్ - మిర్యాలగూడ బీజీ రైల్వే లైన్ పై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు , దక్షిణ మధ్య రైల్వే జీఎం కు ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ




ఖమ్మం బ్యూరో, జూలై 18, కెరటం న్యూస్

ఖమ్మం పార్లమెంటరీ నియోజక వర్గ ప్రజలకు, రైతులకు ఇబ్బందికరంగా,తీవ్ర నష్టదాయకంగా పరిణమించిన ప్రతిపాదిత డోర్నకల్ – మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చి, ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకునేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు , దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు రాసిన రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రత్యామ్నా యంగా మోటమర్రి – విష్ణుపురం మార్గాన్ని ఎంచుకోవాలని నామ రైల్వే మంత్రికి సూచించారు. ప్రతిపాదిత డోర్నకల్ – మిర్యాలగూడ కొత్త బీజీ రైల్వే లైన్ వల్ల ఖమ్మం రూరల్ మండలం జాన్ బాద్ తండా, బోడా వీర తండా, దారేడు, గుండాల తండా, గుడూరుపాడు, ఎం. వెంకటాయపాలెం, అరేకోడు , అరేంపుల, బారుగూడెం, పొన్నెకల్, మద్దులపల్లి, తెల్దారుపల్లి, ముదిగొండ మండలం లక్ష్మీగూడెం, మేడేపల్లి, ధనియాగూడెం, కట్టకూర్, నేలకొండపల్లి మండలం అరేగూడెం, ఆచర్లగూడెం, కోనాయిగూడెం, నేలకొండపల్లి, బోదులబండ, పైనంపల్లి గ్రామాలు ప్రభావితం అవుతున్నాయని అన్నారు, ఈ గ్రామాల మీదుగా ఈ కొత్త బీజీ రైల్వే లైన్ ప్రతిపాదించడం వల్ల కోట్ల విలువైన భూములు, పేదల గృహాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, ప్లాట్లు కోల్పోయి, ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైల్వే మంత్రికి తెలిపారు. గతంలో నాగార్జున సాగర్, జాతీయ రహదారులు, ఇతర అవసరాలకు రైతులు తమ విలువైన భూములను జాతీయ ప్రయోజనాల రీత్యా త్యాగం చేశారని , మళ్లీ ఇప్పుడు అరకొరగా మిగిలిన భూములు, విలువైన ప్లాట్లు , నివాస గృహాలు వదులుకోవడానికి సిద్ధంగా లేరని నామ నాగేశ్వరరావు రైల్వే మంత్రి దృష్టికి తీసికెళ్లారు. అందుకే ప్రతిపాదిత రైలు మార్గానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆయా గ్రామ పంచాయతీలు తీర్మానాలను, ఆమోదించారని, వాటితో పాటు ప్రజా ప్రతినిధుల నుంచి స్వీకరించిన ప్రాతినిధ్యాలను కూడా ఈ లేఖతో జత చేసి,పరిశీలన కోసం పంపుతున్నట్లు నామ లేఖలో స్పష్టం చేశారు. ప్రభావిత గ్రామాలు, శివారు ప్రాంతాల్లోని ప్రజలు ఎక్కువుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద వారని , వారంతా ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ వాస్తవ పరిస్థితులు, కారణాల దృష్ట్యా ప్రతిపాదిత డోర్నకల్ – మిర్యాలగూడ బీజీ రైలు మార్గం అలైన్మెంట్ ను మార్చి, ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలని ఎంపీ నామ నాగేశ్వరరావు రైల్వే మంత్రికి వివరించారు.

## ఉమెన్ చాందీ మరణం దురదృష్టకరం

- ఆయన మరణం తీరని లోటు
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఉమెన్ చాందీ మరణం అత్యంత దిగ్భ్రాంతిని కలిగించింది. 79 ఏళ్ల ఊమెన్ చాందీ కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, ఆర్థిక మంత్రి వంటి కీలక పదవులను నిర్వహించారు. ఊమెన్ చాందీ మరణం కేరళ రాష్ట్రానికేకాక యావత్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు రాజకీయాల్లో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినప్పటికీ చిరునవ్వుతో వాటికి పరిష్కారం కనుగొనే నాయకుడిగా కేరళ ప్రజలు ఆయనను గుర్తిస్తారు. ఆయన ప్రారంభించిన ప్రజా సంబంధాల కార్యక్రమం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రజల సమస్యలు, ఫిర్యాదులను నేరుగా విని పరిష్కారాలను కనుగొనే కార్యక్రమానికి కేరళలో అత్యంత విశేష ఆదరణ పొందిన విషయం తెలిసిందే. ప్రజల కోసం నిత్యం పరితపించే ఇలాంటి నాయకుడు మన నుంచి దూరం కావడం దురదృష్టకరం. ప్రజా సమస్యల పరిష్కారినికి, ప్రజోపయోగ కార్యక్రమాలు పాటుపడుతూ.. ముందుకు సాగడమే మనం ఆయనకిచ్చే ఘన నివాళి.

## ఎల్లయ్యను పరామర్శించిన నాయకులు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆదివారం రాత్రి మోటార్ బైక్‌పై వెళ్తున్న మిత్రులు గులగట్టు ఎల్లయ్య కు ప్రమాదం జరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు మంగళవారం సాయంత్రం తెలుసుకున్న సామాజిక ఉద్యమకారులు గుంతేటి వీరభద్రయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల కన్వీనర్స్ పెరుగు వెంకటరమణ యాదవ్, మస్తాన్‌తో పాటు వైద్యం అందిస్తున్న డాక్టర్స్ శ్రీనివాసరావు, డా.రాంప్రసాద్ నారగాని, తదితరులను ఎల్లయ్య యోగక్షేమా తెలుసుకున్నారు. త్వరలో కోలుకుం టారని మనోధైర్యాన్ని కల్పించారు.



## భూ దందాలకు పాల్పడుతున్న ఐదుగురు అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు?

ఖమ్మం క్రైం, కెరటం న్యూస్

భూదాన కమిటి సభ్యులమని చెప్పుకుంటూ..అమాయక పేద ప్రజల నుండి లక్షలాది రూపాయలు వసూళ్ళు చేసి ప్రవేటు పట్టా భూములను అక్రమించేలా ఉసిగొల్పుతూ మోసం చేస్తున్న ఐదుగురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ పీవీ గణేష్ తెలిపారు. ఈనెల 15 న ఖమ్మం నగర సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో గల ప్రవేటు భూములను ఆక్రమించి గుడిసెలు వేసి దురాక్రమణకు పాల్పడేలా ప్రోత్సహించిన 13 మందిపై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులలోని ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వెలుగుమట్ల ప్రాంతంలో నివాసం వుంటున్న నిందుతులు 1)కొప్పెర వెంకన్న 2) వాకబొయిన రాములు 3) బరిగెల జయమ్మ (4) బుడిగే రాములు (5) బాణాల లక్ష్మణా చారితో పాటు మరో 8 మంది ఒక ముఠాగా ఏర్పడి అయా ప్రాంతాలలోని ప్రవేటు భూమి పట్టాదారును బెదిరించి వారి నుండి లక్షల రూపాయలు డిమాండ్ చేసి సగం డబ్బులు తీసుకొని మిగిలిన డబ్బుల కోసం డిమాండ్ చేశారని, భూమి యాజమానులు ఇవ్వకపోవడంతో ఇదే అదునుగా భావించిన ఈ ముఠా సభ్యులు ఇళ్లు? లేని అమాయక పేద ప్రజలకు త్వరలోనే పట్టాలు ఇప్పిస్తామని నమ్మించి వారి నుండి 10 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూళ్ళు చేసి ప్రవేటు భూములను అక్రమించేలా ప్రోత్సహించారని తెలిపారు. నిందుతులపై భూముల దురాక్రమణకు యత్నించడం, పోలీసు విధులను అడ్డుకోవడం, మారణాయుధాలు కలిగి ఉండటం వంటి కారణాలతో నిందుతులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసులో పరారీలో వున్న మరో ఎనిమిది మంది నిందుతుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందుతులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## శిక్షణా కార్యక్రమాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్



**ఖమ్మం, జూలై 18-కెరటం న్యూస్:** శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం డిపిఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు ఏర్పాటుచేసిన బూత్ స్థాయి అధికారులు, ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, అందరూ బూత్ స్థాయి అధికారులు గరుడ యాప్ ను ఉపయోగించే విధంగా చూడాలని ఆయన తెలిపారు. ప్రతిసారి చేసే సమ్మరి రివిజన్ లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోను తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మి. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగించాలన్నారు. అనాధలు, ఒంటరి, కూలీ కొసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు, వృద్దుల కొరకు ర్యాంపులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను ఖచ్చితంగా కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ పై, బూత్ స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్-ఎస్ఆర్-2023 పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, ఎస్డీసి దశరథం, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఉప కమీషనర్ మల్లీశ్వరి, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# బలవంతంగా ఇండ్ల కూల్చివేత తగదు

- **వెలుగుమట్ల పేదప్రజలపై పోలీసులు మరియు ప్రభుత్వ అధికారుల దౌర్జన్యం నశించాలి**
- **ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య**




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీఆర్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య మాట్లాడుతూ ఖమ్మం పట్టణ శివారులోని వెలుగుమట్ల పేదప్రజలపై పోలీసులు మరియు ప్రభుత్వ అధికారులు 15-7-2023న పాశవిక దౌర్జన్యాలకు , బలవంతంగా ఇండ్ల కూల్చివేతలకు పాల్పడ్డారని . పోలీసులు జరిపిన ఈ పాశవిక దమనకాండలో ఒక పేదమహిళ మృతి చెందిందని ఆరోపించారు .ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణసంస్థ ( ఓపిడిఆర్ ) ఖమ్మం జిల్లా శాఖ పోలీసుల యొక్క దమనకాండను తీవ్రంగా ఖండించింది . సుమారు 62 ఎకరాల 7 గుంటల భూదానభూమి ఉందని ఈ భూములపై గత 8 సంవత్సరాలుగా పేదలు హక్కులు సంపాదించుకుని ఇండ్లు నిర్మించుకోని వాటికి ఇంటి నెంబర్లు మరియు ఇతర సదుపాయాలు కొరకు పోరాటం చేస్తున్నారన్నారు . ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించి, ధర్నాలు చేసినా చివరకు హైకోర్టు సైతం జోక్యం చేసుకున్నా పేదప్రజల న్యాయమైన ఈ సమస్యను పరిష్కరించటంలో స్థానిక కలెక్టర్ , రెవెన్యూ అధికారులుపూర్తిగా విఫలమైనారు అని ఆరోపించారు . పేదలకు డబుల్ బెడ్రూమ్ లు ఇస్తామని అనునిత్యం ప్రచారం చేసుకునే ప్రభుత్వం , చివరికి ప్రజలే స్వయంగా హక్కులు సంపాదించుకుని ఇల్లు వేసుకుంటే ది 15-7-2023 శనివారం రోజున నిర్దాక్షిణ్యంగా ఇళ్లను పీకివేయటం , జే సి బి లు , డోజర్లను పేదలపైకి తోలడం , క్రూరమైన దౌర్జన్యాలు చేసి పేదలను అక్రమంగా అరెస్టులు చేయడంలాంటి పాశవికవిధానాలకు పాల్పడిందని ఆరోపించారు . ఇదంతా అధికారలపార్టీ అనుచరుల కనుసన్నలలో జరిగిందని ప్రజలు భావిస్తున్నారని ఆరోపించారు . అధికారపార్టీ అనుచరులకు ఈ భూముల విషయంలో ప్రయోజనం కల్గించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బరితెగించి పోలీసులతో పేదలపై ఈ దౌర్జన్యకాండకు పాల్పడటం హేయమైన చర్య దీనిని %ప్రాణ=% తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు . బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ పేదప్రజల వ్యతిరేక విధానాన్ని ఓపిడిఆర్ జిల్లా శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు . కాలనీ ప్రజలపై ఆర్థికపరమైన నిరాధార వ్యాఖ్యలు తప్పుడు ప్రచారమే అని తెలుసుకోవాలని కోరారు . ఎంతో కష్టపడి కట్టుకున్న ఇండ్లను కూల్చి ప్రజలకు తీరని ఆర్థికనష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు . వెంటనే ఈ భూములపై హక్కులు పొందిన పేదలందరికీ ఇండ్లస్థలాలను ఇవ్వాలని , మాభూమికి హద్దులు తేల్చి , న్యాయ బద్దంగా నివాసముంటున్న వినోబా నవోదయ కాలనీ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ శాఖ వారిని కోరారు . పోలీసులు దౌర్జన్య%శీ%గా , అక్రమ అరెస్టులను చేయడం వెంటనే ఆపివేయాలని ఓపిడిఆర్ ఖమ్మం జిల్లా శాఖ వారి తరపున ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో ఓ.పి. డి.అర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బజ్జూరి నర్సిరెడ్డి , కామ్రేడ్ నూకల మల్లయ్య , జంగం రామచందర్ , గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దశరద , గంగమ్మ , షేక్ అనీఫ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ద్వారా ప్రజలకు
# వాస్తవాలు తెలపండి

- **తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ పిట్టల రవి**

**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్:** సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలపాలని తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ పిట్టల రవి అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో మంగళవారం పాలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కమిటీ సమావేశం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నవీన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పిట్టల రవి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి దగ్గర మొబైల్ ఉన్నదని,ఆ మొబైల్ లో వాట్సప్,ఫేస్ బుక్,ట్విట్టర్,ఇన్ స్టాగ్రామ్ తదితర సాంకేతిక మాధ్యమాల ద్వారా వార్తలు షేర్ చేయడం జరుగుతుందని,అబద్ధపు వార్తలు ప్రచారం చేసి ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని తెలిపారు.బిజెపి దాని అనుబంధ సంస్థలు అబద్దాలు దుష్ప్రచారం చేసి ప్రజల్ని ఎలా భ్రమలో ఉంచుతాయో వివరించారు.సోషల్ మీడియాలో విలువలు పాటించాలని తెలిపారు. అనంతరం 33 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వై.విక్రమ్,ఖమ్మం రూరల్ మండల కన్వీనర్ పొన్నం వెంకటరమణ,కో-కన్వీనర్ ఏటుకూరు సతీష్,సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,సోషల్ మీడియా నాయకులు బోడపట్ల కార్తీక్,సీపీఎం నాయకులు పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పొన్నం మురళి, మండల నాయకులు లాల్ బాబు, చాంద్ పాషా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బొమ్మెర రామ్మూర్తి



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, గౌరవ శాసన మండలి సభ్యులు పెద్దలు తాతా మధుసూదన్ ని హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్టర్స్ నందు మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పార్టీ మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామ్మూర్తి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో పలు రాజకీయంశాలు మాట్లాడారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జిగా గంధం పుల్లయ్య

**వనం నాగయ్య, కెరటం న్యూస్:**ఆమ్ ఆద్మీ పార్టీ మధిర నియోజక వర్గ ఇంఛార్జి గా గంధం.పుల్లయ్య ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ దిండి సుధాకర్ మరియు ఆప్ ఖమ్మం జిల్లా కన్వీనర్, కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఆప్ పార్టీ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో నియామక పత్రం అందచేశారు. ఇ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి గంధం.పుల్లయ్య మాట్లాడుతూ గత రెండు యేళ్ళ నుంచి బహుజన సాధికారత సమితి ద్వారా పోడు భూమి రైతుల హక్కుల కోసం, విద్యార్థుల, రైతుల, వికాలంగుల, కార్మికుల, కర్షకుల హక్కుల కోసం, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఇలా ఎన్నో ప్రజా సమస్యల పైన పోరాడిన నేపథ్యం ఉంది అని అదే విధంగా యువతరం ఫౌండేషన్ బ్లడ్ డొనేషన్ పంపిణీ, నోట్ బుక్స్,పంపిణీ,అంటూ వ్యాధుల ,డ్రగ్స్, ముడ నమ్మకాల పై ,అవగాహన కార్యక్రమాలు ,అన్నదానాలు, ఇలా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాం అని , తెలియ చేశారు. భవిషత్ లో తెలంగాణలో సైతం పార్టీ అభివృధి చెంది ఢిల్లీ తరహా లో పాలన అందాలని సంకల్పం తో ముందుకు వెళ్త అని,నేను చేసిన ప్రజాస్వామిక ,సేవ కార్యక్రమాలు చూసి నన్ను ఆమ్ ఆద్మీ పార్టీ లో కి ఆహ్వానించి మధిర నియోజక వర్గ ఇంఛార్జి గా బాధ్యతలు అప్పగించిన నల్లమోతు తిరుమలరావు గారికి రాష్ట్ర ఆప్ కన్వీనర్ దిండి.సుధాకర్ గారికి కృతజ్ఞతలు తెలియ చేస్తూ మధిర నియోజక వర్గ స్థాయిలో ఆమ్ ఆద్మీ పార్టీ ని ముందుకు తీసుకెళ్తూ ప్రజా సమస్యల పై పోరాడుతూ బహుజనుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలియ చేశారు ఇ కార్యక్రమంలో వివిధ స్థాయిలలో వున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

